Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 28-7-1978

మీ ఆధునిక రైసుమిల్లుల
రబ్బరు షెల్లర్లకు
—అత్యధిక దిగుబడులకు—
RAWAL (BOMBAY)
"రావల్"
బాంబే కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
వంతెనపేట (ఫోన్ 929) నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ఎం. ఎల్. సి. సంచిక 30

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు,
ప్రాంశరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీ యివ్వబడును.

# అప్రతిష్ఠపాలు కావలసిన సందర్భంలో ప్రతిష్ఠ పెంచుకున్నాడు వెంగళరావు!

( మా హైదరాబాదు విలేఖరి )

విమదలాల్ కమిషను మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును 'దోషి'గా పేర్కొనడం ఆశ్చర్యం కాదు గానీ, ఆ తీర్పువిన్న వెంటనే వెంగళరావు తన శాసనసభ్యత్వానికి రాజీనామాయిచ్చి, రాజకీయాలనుంచి తాత్కాలికంగా విరమించుకొంటున్నట్టు ప్రకటించడమే అనూహ్యం. ఆయన ఆ ప్రకటన చెయ్యడంతో, ముఖ్యంగా విమర్శకులనోళ్ళు మూతపడ్డాయి. అంతేకాదు, ఆ విమర్శకులు వెనువెంటనే ఆయన్ను అభినందిస్తూ ప్రకటనలిచ్చారు. కొందరు స్వయంకోవంగా ఆయన్ను కలుసుకొని అభినందించారు; మరికొందరు టెలిఫోన్‌ద్వారా అభినందనలు తెలియచేశారు. మొత్తానికి అందరూ ఆయన్ను 'నైతికవిలువల' కాపాడినందుకు శ్లాఘించారు. కొందరైతే షా కమిషన్‌తో పోలికచేసి, అందులో దోషులుగా పేర్కొన్నవారు ఈ మాత్రం హుందాగా అయినా వ్యవహరించలేక పోయారంటూ విమర్శించారు.

మొత్తానికి వెంగళరావు కిందపడ్డా పై చెయ్యి తనదేననిపించాడు; 'దోషి'గా నిర్ణయింపబడినా అభినందనలకు పాత్రమయ్యాడు. అదీ ఆయనలోని చాతుర్యం. తాను రాజీనామాచేసి, రాజకీయాలనుంచి విరమించుకొంటున్నానని ప్రకటించకపోతే తానెంతగా విమర్శలకు గురికావల్సివస్తుందో ఆయనకు బాగా తెలుసు. ఆ విధంగా తన ప్రతిష్ఠ ఎంతగా దెబ్బతింటుందో ఆయన గుర్తించాడు. అంతకన్నా అజాగళస్తనం వంటి పదవిని 'త్యాగం' చెయ్యడమే మేలని ఆయన గుర్తించాడు. అందువల్ల తన ప్రతిష్ఠ పెరుగుతుందని కూడా ఆయన ఊహించాడు కాబట్టే సకాలంలో రాజీనామా చేశాడు; అప్రతిష్ఠకు పాలుగావల్సిన సందర్భంలో మంచిపేరు తెచ్చుకొన్నాడు, సానుభూతి సంపాదించుకో గల్గాడు.

ఇంతకూ వెంగళరావుమీద పెద్ద అవినీతి ఆరోపణలేవీలేవు. సంజయ్‌గాంధీని నెత్తిన పెట్టుకొని మోశాడన్నదే పెద్దనేరం. ఇందిరాగాంధీని సుముఖురాలిని చేసుకోవడంకోసం సంజయ్‌గాంధీని రాష్ట్రానికి తీసుకొచ్చి సకల లాంఛనాలతో స్వాగత సత్కారాలు ఏర్పాటుచేసి ఊరూరా త్రిప్పాడన్నదే ప్రధానమైనదోషం. చిత్రమేమిటంటే, అందులో వెంగళరావును ఆడించినశక్తులు కొన్నివున్నాయి. వారిప్పుడు దర్జాగా జనతాపార్టీలో పీఠం వేసుకొని కూచొనివున్నారు. పాపం, వారి ప్రోద్బలంమీద, వారి చెప్పుడుమాటలువిని, సంజయ్‌గాంధీని మోసినందుకు వెంగళరావు ఈ శిక్ష అనుభవించాల్సివచ్చింది. అప్పట్లో ముఖ్యమంత్రి గనుక అందరి పాపాలూ ఈయన నెత్తిన పడ్డాయి.



తెంపుకు మారుపేరు

ఇంతకూ వెంగళరావు బాగుపడింది

—[illegible] 7 వ పేజీలో



మా ఇంటి ఆశాజ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే జ్యోతి, మా అభివృద్ధికారకులు, అనురాగంతో మమ్ముల తనగుండెలలో దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి

శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారి

ప్రథమ వర్ధంతి

1-8-78 తేది మంగళవారం పేడూరు గ్రామములో జరుపబడును. వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు.

—మాగుంట సుబ్బరామరెడ్డి అండ్ బ్రదర్స్

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేవారు కావాలి!

## -కొత్తనటుల్ని గూర్చి అక్కినేని

ఒక చిత్రానికి శతదినోత్సవం జరగటం పరిశ్రమలోని అన్నివర్గాలవారికీ ఆనందం గానే వుంటుంది. చిత్రాలు విజయవంతమైతేనే పరిశ్రమలోనివారంతా కళకళలాడుతారు. అయితే ఒక చిత్రం నిజంగా శతదినోత్సవం చేసుకుంటేనే సంతోషించాలి. బలవంతపు శతదినోత్సవ ప్రదర్శనవల్ల నష్టమేతప్ప లాభంవుండదు.

ఈవారం మద్రాసులో రెండుశతదినోత్సవ సంబరాలు జరిగాయి. అందులో ఒకటి "అల్లూరి సీతారామరాజు". రెండవసారి విడుదలైకూడా హైదరాబాద్‌లోని సెలక్ట్ టాకీస్‌లో నూరురోజులు ఆడినందుకు నిర్మాతలు న్యూవుడ్‌ల్యాండ్స్ హోటల్లో సంబరంచేశారు. పి. పుల్లయ్యగారు అధ్యక్షతవహించారు. డి. వి. యస్. రాజుగారు ముఖ్యఅతిథిగా వచ్చారు. ఎం. ఎస్. రెడ్డిగారు సభాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపన్యాసాలన్నీ మామూలే! అందరూ కృష్ణసాహసాన్ని అభినందించినవారే! అయితే బహుమతులనందించిన నటుడు సత్యనారాయణమాత్రం కృష్ణకు ఒకసూచనచేశారు. పరిశ్రమలో కష్టాలు పడుతున్న కళాకారులకు తెలుగు సినిమా నటీనటులసంఘంద్వారా సంవత్సరానికి పన్నెండురోజులు, అంటే నెలకొకరోజు- అదీ రెండవ ఆదివారం - కృష్ణ సహాయపడాలని సూచించారు. నిర్దిష్టమైన సహాకారాన్ని కృష్ణనుంచి అపేక్షిస్తున్నదీ తెలియజేయలేదు. బహుశా సంఘసమావేశంలో నిర్ణయిస్తారేమో! కృష్ణ సమాధానంచెప్తూ తానుచేసేందుకు సిద్ధమేనని, సత్యనారాయణకూడా ఈవిషయమై కృషి చేయాలని అన్నారు. ఈసందర్భంలోనే తాను "ఛత్రపతి శివాజీ" చిత్రాన్ని తీసేందుకు నిర్ణయించుకున్నట్లు, మహారథి రచనను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

> మా మద్రాసు విలేఖరి
> 'శారద'

'అల్లూరి సీతారామరాజు' చిత్రంలో పాల్గొన్న నటీనటులకు, సాంకేతికులకు షీల్డులందించబడ్డాయి.

ఇక-రెండో సంబరం "చిల్లరకొట్టు చిట్టెమ్మ"ది. ఈ చిత్రం హైదరాబాద్‌లో 225 రోజులు ఆడిన సందర్భంగా న్యూవుడ్‌ల్యాండ్స్ హోటల్లో వేడుక చేశారు. పి పుల్లయ్యగారే దీనికి అధ్యక్షుడు. ముఖ్యఅతిథి ఎన్. టి. రామారావు, బహుమతులనందించింది అక్కినేని నాగేశ్వరరావు. ఇద్దరు 'కళాప్రపూర్ణ'లు వేదికనలంకరించటం ఆనందంగా ఉన్నదని పుల్లయ్యగారన్నారు. దర్శకుడు దాసరి నారాయణరావు స్వాగతం పలికారు. అందరూ 'చిల్లరకొట్టుచిట్టెమ్మ' చిత్రంలోని విశిష్టతను, నటీనటుల సామర్థ్యాన్ని, దర్శకుని మేధాసంపదను ప్రస్తుతించారు. ఎవరి ఉపన్యాసంలోనూ పెద్ద విశేషం లేదుకాని ఎంత దప్పగావున్న సభలోనైనా అక్కినేని ఏదో ఒక కొత్త విషయాన్ని వెల్లడిస్తుంటారు.

ఈ సభలో అక్కినేని, మురళీమోహన్ బాగా చేశాడని చెప్తూ "ఆయన్ను చూస్తే నాకు జాలివేస్తుంది. ఏ చిత్రంలో చూసినా ఆయన అసమర్థుడు పాత్రలనే ధరిస్తుంటారు. ఎక్కొన్ని అనుమానించటంవంటి పాత్రలే ఎక్కువగా ఆయనకు వస్తుంటాయి. హీరోలు జయమాపే పాత్రలు రావటంలేదేమో! అట్లాంటివి ధరిస్తేనే హీరోలవుతారు. రామారావుగారు చూడండి- 'పాతాళభైరవి'లో తోటరాముడు పాత్ర. ఎన్నో సాహసాలు చేశారా పాత్రలో. అట్లాగే నేను 'శిలుగుర్రం'లో కనిపించిన అమ్మాయినెల్లా వెంటపడ్డాను. అట్లాంటి పాత్రలువేస్తేనే ప్రేక్షకులు సెభాష్ అంటారు. అయితే మురళీమోహన్ ఇంత వరకూ బాగా చేయలేదనికాదు. మంచి నటుడాయన. భవిష్యత్తులో మంచి హీరో అవుతారాయన. ఇకపోతే - గోకిన రామారావు ఈ చిత్రంలో బ్రహ్మాండంగా నటించారు. ఆయన్నుచూస్తే, యింత ప్రతిభగల నటుడా అనిపిస్తుంది, మట్టిలో మాణి

-కారవ 10 వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

**బి. విజయకుమార్ చిత్రగుంట**

సిగ్గు, నియమం, మానవత్వం లేని వారే సినిమా తీస్తారన్న అపవాదు ఎంత వరకు సమంజసం?

★ ఆ మూడూ లేనివారు సినిమాల్లోనే కాదు- అన్నిరంగాల్లోనూ ఉన్నారు. వారు రాణిస్తూనేవున్నారు.

> **ప్రశ్నోత్తరావళి**
> పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.
> 'శారద'
> 9A/2 దొరసామిగ్రామణి వీధి
> మద్రాసు 26

**యం. రమేష్‌కుమార్ చిత్రగుంట**

యుగపురుషుడుచిత్రం ఆదవిరాముడు, యమగోల చిత్రాల కాపీనా?

★ కాపీకాదు. మీరుచెప్పిన రెండు చిత్రాలూ విజయవంతమయ్యాయి కాబట్టి, దానికి కారణమైన 'మసాళ'లను 'యుగపురుషుడు'లోనూ పెట్టివుంటారు.

**గౌస్‌బాషా రాపూరు**

హీరో రామారావుకు 'డాక్టరు' బిరుదు ఎవ్వరుయిచ్చారు?

★ జూలై 8 తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 'కళాప్రపూర్ణ' బిరుదు నిచ్చారు.

**పఠాన్ ఖాదర్‌ఖాన్ నెల్లూరు**

i) శ్యాం బెనెగల్ 'అనుగ్రహం' ద్వారా ప్రేక్షకులకు చెప్పదలచుకొన్నదేమిటో అర్థంకాలేదు. అట్లాంటప్పుడు దర్శకుడే తన భావాలను పత్రికలద్వారా ప్రేక్షకులకు విశదీకరించవచ్చుకదా? మీవంటి విలేఖరులు ఎందుకు ప్రయత్నించకూడదు?

★ పత్రికలద్వారాకన్నా సినిమా ద్వారా అయితే యింకా ఎక్కువమంది అర్థంచేసుకునే అవకాశముంటుందికదా. అయినా 'అనుగ్రహం' చిత్రం ద్వారా అందించబడిన సందేశం అంతగా అభినందించదగింది కాదని నా అభిప్రాయం.

ii) కొందరు నటులు చీన్నగా వరివయస్సై, స్థిరపడినతర్వాత హీరోలైపోతున్నారు. తర్వాత చీన్నగా నటించేందుకు యిష్టపడ్డంలేదు. ఎందువల్ల? చిత్రరంగంలో హీరోలకు వున్నవిలువ యితరులకు వుండకపోవడానికి కారణం?

★ చీరాలు హీరోలు కావచ్చుకాని, హీరోలు చీరాలుగా నటించడానికి యిష్టపడరు. కారణం-తమకున్న గ్లామర్ పోతుందేమోనని!

iii) 'అమరప్రేమ'లో హీరోయిన్‌గా నటించిందెవరు?

-కారవ 10 పేజీలో



రతి నిర్వేదంలో కృష్ణచంద్రన్, జయభారతి

# అసభ్యతలేకుండా సెక్సుకథ తీసేదెట్లాగో తెలియజేసే మలయాళ చిత్రం రతీనిర్వేదం

> సమీక్ష

రతినిర్వేదం అనే పేరుచూసి ఇదేదో బూతుచిత్రం అనుకుంటారేమో. అట్లాంటి అసభ్య దృశ్యాలేమీలేవు కాని ప్రేక్షకుల మెదడుకు మేతపెట్టి ఆలోచనలను రేకెత్తించగలిగే సన్నివేశాలుమాత్రం ఉన్నాయని చెప్పవచ్చు.

చిత్రంలోని హీరోయిన్ పేరు రతి. ఆమె పొందిన నిర్వేదం కాబట్టి చిత్రానికి ఆపేరు పెట్టారు. హైస్కూలు చదువు ముగించుకొని కాలేజీలోచేరే వయసులో ఉన్న పప్పు అనే ఒక మానూగుమీసాల కుర్రవాడికి ప్రక్కింట్లో అతనికన్నా

-కారవ 10 వ పేజీలో


# గృహనిర్మాణ సంస్థలు, నివాసిత ప్రాంతాలు

**మీ ప్రాంతాలను ఆకర్షణీయం చేసుకోండి.**

ఆహ్లాదకరమైన చల్లని నీడనిచ్చే చెట్లు
ఆస్తుల విలువలను పెంచుతాయి.

ఈ తరుణంలో (జులై, అగస్టు)
మొక్కలను నాటండి.

ఉచితంగా మొక్కలకు, సలహాలకు

—సంప్రదించండి—

జంటనగరాలకు :
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్
విస్తరణ విభాగం,
హైదరాబాదు-500004
ఫోన్ నెం: 30631 'ఎక్స్-45'

జిల్లాలకు :
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
జిల్లా కేంద్రస్థానాలు

డైరెక్టరు,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

—19/78-79.

# చెరకు

[4వ పేజీ తరువాత]

నత్రజనిగాగాని, అమ్మోనియం సల్ఫేటు నైట్రేటుగా గాని, యూరియాగా గాని, కాల్షియం అమ్మోనియం నైట్రేటు రూపాలలోగాని వేయవచ్చు. హెక్టారుకు 180 టన్నుల చెరకు దిగుబడినిచ్చే తోట 419 మొక్కలతోబ 106 కేజీల నత్రజని, 30 కేజీల భాస్వరం, 218 కేజీల పొటాష్‌ను భూమినుండి గ్రహించేటట్టు పరిశోధనలతో తెలుసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక కిలో గ్రాము నత్రజనికి ఎకరానికి నమారు 170 కిలోగ్రాము చెరకు గుంపు ... ఒక ... మొదలు ... దానితో చెరకు మొక్కల మొదలు దగ్గరగా ... వేసుకుంటూ ఒక మనిషి వెడుతూంటే, యింకొక అతని వెనుక గొయ్యి వేసి, మట్టితో కప్పుతూ రావచ్చు.

## నీరు పెట్టడం

చెరకు, పారేనీటిని ప్రేమిస్తుందిగాని, నిలవవున్న నీటిని ప్రేమించదు. లేత మొక్కలో ... 82 శాతం నీరు వుంటుంది. చెరకు పెరిగి పక్వానికి వచ్చుదశలో ఈ శాతం 72 నకు దిగిపోతుంది. చెరకుమొక్క ఎంత నీటిని అస్వాదిస్తే అంత పాడిపదార్థాన్ని ఉత్పత్తి చేయగలుగుతుంది. పంటవయస్సు, భూమిస్వభావం, శీతోష్ణపరిస్థితులను బట్టి తడికి తడికి మధ్యన్యవధిని నిర్ణయించాలి. రేగడినేలలకంటే ఇసుకనేలలో నిలువ వుండేనీటి పరిమాణం తక్కువ. అందుచేత ఇసుకనేలలోని చెరకుతోటలకు దగ్గరదగ్గరగా తడులు కట్టాలి. వేసవికాలంలో వారానికి ఒకసారి తడికట్టాలి. వర్షాకాలంలో సాధారణంగా ఋతుపవనాలు సరిగ్గావున్న యెడల నీరుకట్టే అవసరముండదు. చెరకు పక్వదశకువచ్చినపుడు 21 దినాల కొకసారి నీరుపెట్టాలి. లోతైనకాలువలలో చెరకును నాటినపుడు తడిఒక్కింటికి ఎకరానికి 1.5 అంగుళాలనీరు సరిపోతుంది. లోతులేనిచాళ్ళలోగాని, ఉపరితలం మీదగాని చెరకుముచ్చెలు నాటినపుడు తడి ఒక్కింటికి 3.0 అంగుళములనీరు సరిపోతుంది. చెరకుపైరు నీటిఎద్దడి ఏర్పడిన పైరు సరిగ్గా పెరగక, చీడలకు పీడలకు గురిఅవుతుంది. వరదవు ఎక్కువగా ఉన్న వడలు తెగులు ప్రాముఖ్యంగా ఉధృతమయ్యే అవకాశం ఉన్నది. చెరకుతోటకు ముంపుకుగురికాపోయే వసతి తప్పనిసరిగా ఉండాలి. చెరకుతోటలో నీరునిలువ వుండకూడదు. నీటి ముంపుకుకు గురిఅయ్యే ప్రాంతాలలో చెరకు ఎంత ముందుగా నాటితే అంత మంచిది. నత్రజనిఎరువు హెచ్చుమోతాదులలో వేసినపుడు తడులు దగ్గరదగ్గరగా కట్టాలి నీరు కట్టునపుడు మడినిండా నిలవకట్టకూడదు. ఇదిచాలా అనర్థ దాయకం. నీరు వృధాఅవుతుంది. పైరుకు వరుసలలో సమానంగా కాల్వలు గుండా నీరుపారింది తడుపుటచాలాశ్రేష్ఠం.

## ఉత్తరకృషి.

కలుపుతీత: బాల్యదశలో చెరకునకు కలుపుమొక్కల బెడద అధికంగా వుంటుంది. మొదట రెండుమూడు మాసాల లోను తోటలలో కలుపు తీయనియెడల చెరకు దిగుబడిలో హెక్టారుకు 15 నుండి 20 టన్నులు తగ్గుతుందని పరిశోధనలవల్ల తెలిసింది. చెరకుముచ్చెలు నాటిన 3-4 వారాల తర్వాత కలుపు తీయాలి. తర్వాత రెండుసార్లయినా నెలకొకసారి కలుపు తీయాలి.

కలుపుమొక్కల నివారణకు కలుపు నాశినులు అనే రసాయనిక పదార్థాలను కూడ వాడి నివారించవచ్చు, కాని వీటిధర అధికం. చెరకునాటిన 15 రోజులతర్వాత ఎకరానికి ఒకలీటరు గ్రామోక్సోన్. 1.8 కేజీల 2-4-డి సోడియంసాల్టు 450 లీటర్ల నీళ్ళలోకలిపి పొలం అంతటా పిచికారి చేయాలి. దీనివల్ల గడ్డిజాతిమొక్కలు, ద్విదళజాతిమొక్కలుకూడ నశిస్తుంది. తిరిగి రెండవసారి చెరకునాటిన 60రోజులలోగా పైనచెప్పిన విధంగా పిచికారి చేయాలి. మందుచల్లేప్పుడు చెరకు మొక్కలపై పడకుండా స్ప్రేయర్‌నాజిల్‌ను భూమివైపు త్రిప్పిచల్లాలి. ఇదేవిధంగా హెక్టారుకు 4.5 కేజీల సిమాజిన్ వాడికూడ కలుపును నివారించవచ్చు.

తోటకుకట్టుట: పడిపోయినచెరకులో రసంనాణ్యత, చక్కెరశాతం తక్కువగా వుంటుంది. పడిపోయినచెరకును ఎలుకలు కొట్టినమేరక దిండవంపరగా ఉండుటచే నీరు పెట్టడంకూడ కష్టమవుతుంది. చెరకుదిగుబడి తగ్గుతుంది. అందుచేత శ్రద్ధ తీసుకొని, తోటవయస్సు 6-7 నెలలైనపుడు రెండు వరుసలలోని గడలను దగ్గరగాచేర్చి 'జడదుట్టు' పద్ధతిలో నిలగట్టాలి. అక్కడక్కడా వెదుళ్ళువేస్తే ఆకులతోఅల్లిన జడగట్టిగావుండి పడిపోకుండా ఉంటుంది. 16-24 అడుగుల దూరానికి జడనుత్రెంచి బాగాలుగా కట్టాలి. ఎకరానికి 800 వెదురుల సహాయంతో సంతృప్తికరంగా నిలగట్టవచ్చు

## కార్శిపంటలో తీసుకొనవలసిన జాగ్రత్తలు

ఎర్రకుళ్ళు తెగులు గడ్డిదుబ్బు తెగులు ఉన్నప్రాంతాలలో కార్శి తోటలు పెంచరాదు. తెగుళ్లుశేని ప్రాంతాలలో ఒకకార్శి పెంచవచ్చు.

కార్శితోటలకు అనువగురకం ఎంచుకోవలెను.

మొక్కతోటను నరికిన వెంటనే చెరకు చెత్త తీసివేసి లేత కార్శి నీరుపెట్టాలి.

పదును ఆరినవెంటనే భూమిపైకి వున్న మోడులను నేలమట్టానికి కొంచెంక్రిందుగా పదునుగల పనిముట్టుతో దుబ్బులు కదలకుండా నరకాలి.

వరుసలమధ్య నాగలితో దున్నాలి.

వరుసలలో వున్న ఖాళీలు పైనుంచి తెచ్చిన మొక్కలతో నింపి వాటికి రోజా

—తరువాత 12 వ పేజీలో



మీ పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మీ పైరుకు అవసరం
విజయ్

పిల్లలాగానే మీ పైరుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయాలి. మీ పంటల నుండి అధికదిగుబడి పొందటానికి విజయ్ కాంప్లెక్స్, విజయ్ యూరియాలను ఎన్నుకోండి.

నెల్లూరు జిల్లాలో పండించే వరిపంటకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్ళలో వున్న విజయ్ 17-17-17 వాడి ఎక్కువ లాభాలు పొందండి.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దది ఆధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి. విజయ్ ఎరువుల గురించి పూర్తివివరాలకు ఈ క్రిందివారిని సంప్రదించండి:

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS





